అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సంపుటి: 01 సంచిక : 201. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.27.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## వీసాల రద్దుపై యూ టర్న్

న్యూయార్క్, ఏప్రిల్ 26:అమృత్ తెలంగాణ: కొండంత రాగం తీసి లల్లాయి పాట పాడిన చందంగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి యూ టర్న్ తీసుకున్నారు. ఉల్లంఘనల పేరిట అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ, వారికి దేశ బహిష్కరణ విధిస్తూ బెదరగొట్టిన ట్రంప్ ప్రభుత్వం వెనక్కి తగ్గి వారికి శుభవార్త చెప్పింది. విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరిస్తున్నామని, కొత్తగా వీసాల రద్దును చేపట్టమని హామీనిచ్చింది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటివరకు 187 కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు చెందిన 1200 మందిపై వేటు వేసింది. తమ బహిష్కరణను సవాల్ చేస్తూ ఇప్పటికే పలువురు అంతర్జాతీయ విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో కోర్టులను ఆశ్రయించారు.

## పాత టెండర్లతోనే 6 లేన్ల ట్రిపుల్ఆర్!

హైదరాబాద్,ఏప్రిల్26అమృత్ తెలంగాణ: ప్రాంతీయ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్) ఉత్తర భాగాన్ని 6 లేన్లుగా నిర్మించేందుకు కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సూత్రప్రాయంగా అంగీకరించింది. దీంతో ఎన్హెచ్ఏఐ అధికారులు ఓవైపు ట్రాఫిక్ అధ్యయనం చేపట్టడంతోపాటు మరోవైపు ప్రస్తుతం 4 లేన్లుగాఉన్నడీపీఆర్ (సమగ్రప్రాజెక్టు నివేదిక)ను 6లేన్లకు అనుగుణంగా సవరిస్తున్నారు. అయితే, ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచినందున మళ్లీ కొత్తగా టెండర్లు ఆహ్వానించకుండా వాటినే కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి సూత్రప్రాయంగాఆమోదంట్రిపుల్ఆర్ను4లేన్లతోనిర్మిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తేఅవకాశంఉన్నందున 6లేన్లుగాఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఆవిజ్ఞప్తికి కేంద్రం ఇటీవల సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దీంతో కేంద్రం ఆదేశాల మేరకు ఎన్హెచ్ఏఐ ట్రిపుల్ఆర్ను 6 లేన్లుగా మారుస్తూ డీపీఆర్ను సవరించడంతోపాటు ట్రిపుల్ఆర్ మార్గంలో ట్రాఫిక్పై అధ్యయనం చేపట్టింది.

# చలో వరంగల్.. దారులన్నీ ఎల్కతుర్తి రజతోత్సవ సభకే!





కరీంనగర్, ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు సర్వం సిద్ధమైంది. వారంరోజులుగా పల్లె, పట్నం అన్న తేడా లేకుండా గులాబీ గుబాళింపు కనిపిస్తున్నది. సభకు భారీగా తరలి రావాలంటూ కేసీఆర్, కేటీఆర్ పిలుపునివ్వడం, మరోవైపు కాంగ్రెస్ వైఫల్యాలపై విసుగుచెందిన ప్రజలు తమదైన శైలిలో కేసీఆర్కు మద్దతు ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్టు కనిపిస్తున్నది. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలోని ప్రతి పల్లెలో జెండా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. గద్దెలకు గులాబీ రంగు వేశారు. 'జై తెలంగాణ' నినాదాలు రాశారు. సభకు బయలు దేరే ముందే జెండాను ఎగురవేయాలని నిర్ణయించుకున్న నాయకులు, ఆదివారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ఈ కార్యక్రమం పూర్తి చేసేందుకు ప్లాన్ చేసుకున్నారు. సభకు వెళ్లేందుకుగాను ఆయా గ్రామాల్లోనే ముందస్తుగా వంటలు వండుకొని, వాటిని సదరు వాహనాల్లో పెట్టుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మంచినీరు, మజ్జిగ ప్యాకెట్ల వంటివి సమకూర్చుకొని ఎక్కడా ఇబ్బందులు రాకుండా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకోగా, దారి పొడవునా గులాబీ జెండాలను రెపరెపలాడించడమే లక్ష్యంగా ప్రతి వాహనంలో జెండాలు తీసుకెళ్తున్నారు.

రెండు లక్షలకుపైగా..

రజతోత్సవ సభకు ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు రెండు లక్షల పైచిలుకు ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివెళ్తున్నారు. కరీంనగర్ జిల్లా నుంచి లక్షాయాభై వేలు కాగా, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి 20 నుంచి 25వేల వేలమంది చొప్పున తరలివెళ్లేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం ఉన్న స్పందన చూస్తే అంతకు మించి జనం వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తున్నది. తెలంగాణ సాధన కోసం ఆనాడు సబ్బండ వర్గాలు పోరుబాట పట్టినట్టు, ఈసారి రజతోత్సవ సభకు కదులుతున్న పరిస్థితి ఉంది. ఎలాగైనా సరే వరంగల్ సభకు వెళ్లి కేసీఆర్కు మద్దతు పలుకాలన్న లక్ష్యం మెజార్టీ వర్గాల్లో కనిపిస్తున్నది.

ఆదివారం కావడంతో ఉద్యోగ, కార్మిక సంఘాలు సైతం పెద్ద సంఖ్యలో తరలివెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నట్లుగా తెలుస్తున్నది. అలాగే ఈసారి యువతలో సభకు వెళ్లేందుకు ఎక్కువ ఉత్సాహం కనిపిస్తున్నది. మెజార్టీ గ్రామాల్లో యువతే సారథ్యం వహించి ఆయా గ్రామాల ప్రజలను సభకు తీసుకెళ్తున్నారు. ప్రజల స్పందన చూస్తే ప్రస్తుతం పార్టీ పరంగా ఏర్పాటు చేసిన వాహనాలు సరిపోవడం లేదని, అందుకే ఎవరికి వారే స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేసుకొని వస్తున్న తీరు కేసీఆర్పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

మరోసారి సత్తా

గులాబీ జెండాకు ఉమ్మడి జిల్లా ఆది నుంచీ అండగా నిలుస్తూ వచ్చింది. పార్టీ ఆవిర్భావం నుంచి మొదలు నేటి రజతోత్సవ సభ వరకు ముందుండి సంఘీభావాన్ని ప్రకటిస్తూనే ఉన్నది. అదే అభిమానంతో రజతోత్సవ సభకు మరోసారి సత్తా చాటుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి గులాబీ జెండా కష్టకాలంలో ఉన్న ప్రతిసారి ఈ ప్రాంత ప్రజలు అండగా నిలిచారు. కేసీఆర్ను గుండెల్లో పెట్టుకొని ఆకాశానికి ఎత్తుకుంటూ వచ్చారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా 2001 మే 17న జరిగిన సింహగర్జన సభకు అండగా నిలిచిన ఉమ్మడి జిల్లా ప్రజలు, తర్వాత కూడా తామున్నామనే ధైర్యాన్నిచ్చారు. 2006లో తెలంగాణ వాదమే లేదంటూ హేళన చేసే సమయంలో ఎంపీ పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న కేసీఆర్, తిరిగి పోటీచేస్తే రెండు లక్షల మెజార్టీతో గెలిపించి ప్రత్యేక తెలంగాణ నినాదం ఉందని ప్రపంచానికి చాటి చెప్పారు. అంతేకాదు, పలుసార్లు వచ్చిన ఉప ఎన్నికలతోపాటు సాధారణ ఎన్నికలు, ఆమరణ నిరాహార దీక్ష వంటి అనేక అంశాల్లో కేసీఆర్కు ఉమ్మడి జిల్లా అండగా నిలిచింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన జిల్లాలతో పోలిస్తే ఈసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాతినిధ్యం రజతోత్సవసభలోనూ ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తున్నది.

అడ్డంకులు సృష్టించే ప్రయత్నం

సభకు ఉవ్వెత్తున తరలిపోయేందుకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపుతున్న నేపథ్యంలో జనజాతరకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం పరోక్ష పద్ధతుల్లో కుట్రలకు తెరలేపిందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా సభకు ప్రజలను తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ బస్సులకు సవాలక్ష నిబంధనలు పెడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. స్కూల్ బస్సుల విషయంలోనూ అదే పంథాను ప్రభుత్వం అనుసరిస్తున్నట్టు తెలుస్తున్నది. అలాగే సభకు వెళ్లకుండా మధ్యమధ్యలో ట్రాఫిక్ బూచి చూపి, ఎక్కడికక్కడే వాహనాలను నిలుపుచేసే అవకాశాలు ఉన్నాయని అత్యంత విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తున్నది. దీంతో పాటు ఇప్పటికే పలు ప్రైవేట్ వాహనాలకు ఫోన్చేసి, సభకు వెళ్తే చర్యలు ఉంటాయన్న సంకేతాలను కొంత మంది అధికారుల ద్వారా ఇప్పిస్తున్నట్టు సమాచారం. కానీ, ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభకు వెళ్లి తీరుతామనే పట్టుదల అడుగడుగునా కనిపిస్తున్నది.

# మిషన్ రెడీ.. పాక్‌కు భారత ఆర్మీ స్ట్రాంగ్ మెసేజ్



అమృత్ తెలంగాణ: పెహల్గామ్ ఉగ్రదాడి తో భారత్ – పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్కు భారత ఆర్మీ బలమైన సందేశాన్ని పంపింది. 'సిద్ధంగా.. అప్రమత్తంగా ఉన్నాం' అంటూ వీడియోను ఎక్స్లో పంచుకుంది. 'మిషన్ రెడీ.. ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా. దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడూ సిద్ధంగానే..' అంటూ జవాన్ల విన్యాసాలకు సంబంధించిన వీడియోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వీడియో చూస్తుంటే పాక్పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్గామ్లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరాన్లో ఆర్మీ దుస్తుల్లో అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ నరమేధంలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై భారత్ ఆగ్రహంతో ఉంది. పాకిస్థాన్పై ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు పాల్పడిన వారికి కలలో కూడా ఊహించని రీతిలో శిక్ష ఉంటుందంటూ ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

దీనికి తోడు.. ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వద్ద దాయాదిదేశం కవ్వింపులకు పాల్పడుతోంది. భారత సైనికులపై కాల్పులు జరుపుతోంది. అయితే వాటిని భారత ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య యుద్ధం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ అంచనాలు వెలువడుతున్నాయి. అయితే, భారత్ మాత్రం ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. దీంతో దాయాది దేశంపై భారత్ ఏ రకంగా ప్రతీకారం తీర్చుకోబోతోందన్న ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు భారత ఆర్మీ పెట్టిన పోస్ట్ ఈ ఆసక్తిని మరింత పెంచినట్లైంది.

## పెహల్గామ్ దాడి మా పని కాదు.. మా వ్యవస్థల్ని భారత్ హ్యాక్ చేసింది.. ఉగ్రసంస్థ సంచలన ప్రకటన



అమృత్ తెలంగాణ: పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై ఉగ్రసంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' సంచలన ప్రకటన చేసింది. మొదట ఈ దాడి తమ పనే అని ప్రకటించుకున్న ఆర్టీఎఫ్ . ఇప్పుడు మాట మార్చింది. పెహల్గామ్లో పర్యాటకులపై దాడి తమ పని కాదని తెలిపింది. ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా భారత్పై తీవ్ర ఆరోపణలు చేసింది. తమ వ్యవస్థలి భారత్ హ్యాక్ చేసినట్లు ప్రకటనలో ఆరోపించింది. 'పెహల్గామ్ ఘటనలో మా ప్రమేయం లేదు. ఈ చర్యను టీఆర్ఎఫ్కు ఆపాదించడం తొందరపాటు చర్యే అవుతుంది. ఇంతకు ముందు వచ్చిన ప్రకటనతో కూడా మాకు సంబంధం లేదు. భారత్ మా వ్యవస్థల్ని హ్యాక్ చేసి ఆ మెసేజ్ పోస్ట్ చేసింది. ఇది భారత సైబర్–ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ల పని. దీనిపై మేము పూర్తి దర్యాప్తు చేస్తున్నాం. రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ ఇలా చేయడం ఇదేమీ తొలిసారి కాదు' అంటూ ఆరోపించింది. మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్లోని పెహల్గామ్లో మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరాన్లో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి తమ పనే అని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఇప్పుడు మాత్రం మాట మారుస్తూ.. భారత్పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# పాత తరం నేతలకు కాలం చెల్లింది కొత్త తరం నేతలు రాజకీయాల్లోకి రావాలి

హైదరాబాద్, ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ: పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని.. కొత్త తరం రాజకీయాల్లో రావాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్గాంధీ పిలుపునిచ్చారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో శనివారం నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను తాము వ్యతిరేకిస్తామని.. ఆ విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుందని అన్నారు. బీజేపీ ద్వేషం, కోపం, భయాలతో ముందుకు సాగితే.. తాము మాత్రం ప్రేమ, అనురాగం, ప్రజల సమస్యలను వినడంపైనే దృష్టి సారించామని తెలిపారు. గత పదేండ్లలో ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు మారిపోయాయని.. మోడ్రన్ సోషల్ మీడియా జనరేషన్ వచ్చాక రాజకీయాల్లో పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని అన్నారు. కొత్త తరం పాలిటిక్స్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై యువతలో భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయని.. అవి దేశానికి దిశానిర్దేశం చేసేవిలా ఉండాలని ఆకాంక్షించారు.

మూసీతో భవిష్యత్తులో ఉపాధి: సీఎం రేవంత్రెడ్డి

భవిష్యత్తులో మూసీ నదిని నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మార్చి వేల మందికి ఉపాధిని కల్పిస్తామని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. భారత్ సమ్మిట్లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. న్యూయార్క్లోని హడ్సన్, లండన్లోని థేమ్స్, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదులను, నది తీర అభివృద్ధిని అధ్యయనం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి.. పేదలకు పంచడమే తమ ధ్యేయమని చెప్పారు. తాము ఇప్పుడే పనులు మొదలు పెట్టామని.. భవిష్యత్తులో ఇంకా చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నట్టు ప్రకటించారు.

సమ్మిట్లో పోలీసుల అత్యుత్సాహం




భారత్ సమ్మిట్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వీఐపీ మూమెంట్ ఉందని చెప్పి.. మధ్యాహ్నం నుంచి హెచ్ఐసీసీలోకి మీడియాను అనుమతించలేదు. అప్పటికి ఇంకా వేదికమీదకు రాహుల్గాంధీ, సీఎం రేవంత్రెడ్డి రాకపోయినా.. మీడియా ప్రతినిధులను నిలిపివేశారు.

ఖాళీ కుర్చీలు

భారత్ సమ్మిట్–2025 అట్టర్ప్లాఫ్ అయింది. మధ్యాహ్నం 3గంటల నుంచి విదేశీ ప్రతినిధుల హడావిడి కనిపించినా.. రాహుల్గాంధీ మాట్లాడి వెళ్లిపోయిన వెంటనే విదేశీ ప్రతినిధులు సైతం వెళ్లిపోయారు. అదే సయమంలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిని ఓటాఫ్ థ్యాంక్స్ చెప్పాలని పిలువగా.. అప్పటికే వేదికపై నుంచి ముఖ్యులందరూ దిగిపోయారు. ఇద్దరు మంత్రులు తప్ప వేదికంతా ఖాళీగానే కనిపించింది.

## సాదాసీదాగా పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు



వాటికన్, ఏప్రిల్ 26:అమృత్ తెలంగాణ: పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు శనివారం వాటికన్ సిటీలో సాదాసీదాగా ముగిశాయి. చెక్కతో చేసిన శవపేటికలో ఉంచిన పోప్ భౌతిక కాయాన్ని ఖైదీలు, వలసదారులు ఖననం చేశారు. అత్యంత సీనియర్ కార్డినల్స్ సమక్షంలో సెయింట్ మేరీ బాసిల్లికా చర్చి ఆవరణలో పోప్ను ఖననం చేసినట్టు వాటికన్ వర్గాలు తెలిపాయి. అంత్యక్రియలకు ముందు పోప్ దేహంపై తెల్లటి వస్త్రాన్ని, నాణేలు ఉన్న సంచిని, ఆయన పోప్గా ఉన్నప్పటి రికార్డ్ (రోజిటో)ను శవపేటిక లోపల పెట్టారు. పోప్ అంతిమ సంస్కారాల్లో పలువురు ప్రపంచ దేశాధినేతలు సహా రెండు లక్షల మంది ప్రజలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పోప్కు శ్రద్ధాంజలి ఘటించారు.

## వరంగల్ సభతో సరికొత్త చరిత్ర బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ: వరంగల్లో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలతో కదలిరావాలని సూచించారు. సభకు వచ్చేవారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. సభకు వచ్చేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని, వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి తరలిరావాలని సూచించారు.

వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు

సభకు తరలివచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టాలని కేటీఆర్ సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో ప్రతి బస్సులోనూ మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు భోజన వసతికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. సభకు వచ్చే వాహనాలతో ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే పంపించిన రూట్ మ్యాప్ ప్రకారం సభా స్థలికి చేరుకోవాలని పేర్కొన్నారు. తమకు సూచించిన స్థలాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. సభకు చేరుకున్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు వలంటీర్లు సిద్ధంగా ఉంటారని కేటీఆర్ తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

'2001లో ఉద్యమ పార్టీగా పురుడు పోసుకొని, పదేండ్లు అధికారంలో ఉండి తెలంగాణ ప్రగతికి బాటలు వేసి..17 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో ప్రజా సమస్యలను ఎలుగెత్తి చూపిన బీఆర్ఎస్ నేటితో 24 ఏండ్లు పూర్తిచేసుకొని 25వ ఏట అడుగుపెడుతున్నది. ఈ సందర్భంలో ఎల్కతుర్తి వేదికగా చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభను నిర్వహిస్తాం' అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏండ్లు అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్నింటా ముందు నిలిపామని గుర్తుచేశారు. 2023 ఎన్నికల్లో అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయినా బాధ్యతాయుత ప్రతిపక్షంగా, తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా అధికార కాంగ్రెస్ పార్టీపై అలుపెరగని పోరాటం చేస్తున్నామని చెప్పారు. లగచర్ల గిరిజన రైతులపై కాంగ్రెస్ దాష్టీకాలను యావత్ దేశం దృష్టికి తీసుకెళ్లడంలో విజయం సాధించామని, మూసీ, హైడ్రా బాధితులకు అండగా నిలవడంతో పాటు హెచ్సీయూ విద్యార్థుల పోరాటానికి బాసటగా నిలిచి 400 ఎకరాల పచ్చటి అడవిని కాపాడుకున్నామని వివరించారు. త్యాగాల పునాదులపై అవతరించిన తెలంగాణను ఖతం చేసేందుకు కుట్రలకు తెరలేపిన కాంగ్రెస్ను దీటుగా ఎదుర్కొంటూనే రజతోత్సవ పండుగకు సిద్ధమయ్యామని తెలిపారు. ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ "భూ భారతి - ఆర్. ఓ. ఆర్" చట్టం పై అవగాహన సదస్సులో భాగంగా నేడు జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా ఆధ్వర్యంలో మావల లోని రైతువేదుకలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో "భూ భారతి - ఆర్. ఓ. ఆర్" చట్టం పై, పోర్టల్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ , డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపిడివో, అగ్రికల్చర్ ఏవో,ఇతర మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి రైతుల సమస్యలను, భూ భారతిపై ఉన్న సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. శ్రీకాంత్ రెడ్డి వెంట పలువురు రైతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి , రహీం ఖాన్ , నవీన్ రెడ్డి , నాగ రాజు ,భూపెల్లి శ్రీధర్ , ప్రభాకర్ , స్వామి, కుదురుపాక సురేష్ , రాజేంధర్ , గౌతం , అశోక్ ,లస్మన్న , దినేష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..

ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు చేయడం జరుగుతోందని అన్నారు. భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం, పోర్టల్ తెచ్చామని అన్నారు. రైతులను మోసం చేయడానికే గత బీఆర్ఎస్ సర్కార్ ధరణి పోర్టల్ తెచ్చిందని, పేదలకు ఇచ్చిన భూములను సైతం ధరణి పేరుతో కొల్లగొట్టిందని ఆరోపించారు. ధరణి పేరుతో రైతులను, సామాన్యులను కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిప్పిందని, 20 లక్షల ఎకరాలను ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడినా గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ఆ సమస్యలు ప్రస్తుత చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక్క రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా MRO, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. మే 1 నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. భూభారతి కింద భూముల వివరాలను డిజిటలైజేషన్ చేస్తామని, దీంతో భవిష్యత్‌లో రైతులకు భూ సమస్యలు, వివాదాలు రావన్నారు. ఈ పోర్టల్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు.

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జిల్లా కలెక్టర్ సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రగతి శీల బ్లాక్ ప్రోగ్రాం (ABP) కేటగిరిలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గారికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ అవార్డుని అందజేసినందుకు గాను నేడు వారిని సన్మానించడం జరిగింది. మావల మండలకేంద్రంలోని రైతువేదుకలో భూభారతి అవగాహన సదస్సులో భాగంగా విచ్చేసిన కలెక్టర్ రాజర్షి షా గారిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి , రహీం ఖాన్ , నవీన్ రెడ్డి , నాగ రాజు ,భూపెల్లి శ్రీధర్ , ప్రభాకర్ , స్వామి, కుదురుపాక సురేష్ , రాజేంధర్ , గౌతం , అశోక్ ,లస్మన్న , దినేష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,



సీఎం సాయ నిధి చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది బైంసా పట్టణ కేంద్రానికి చెందిన

1. అయిమాన్ నాజ్ 60000
2. అజార్ ఖాన్ 55000
3. సుమాయాబేగం 32500
4. అరిఫా బేగం 60000

చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ AMC చైర్మన్ మురళి గౌడ్,ex కౌన్సిలర్ సిరాజోద్దీన్,సంతోష్ కుమార్ అడ్వకేట్ గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ మా శెట్టి వార్, సాయిలు మైశేఖర్, SD ఆలా SD సాబీర్, ఎండి సాబీర్, మాజీ సర్పంచ్ గణేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ గజానన్ పటేల్,బైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీక్షిత్, అవినాష్, అరుణ్ గారు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తప్పుడు రాతలు...

**ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు గల్లంతు**

**ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు ఇస్తారా అంటూ అర్హత ఉన్న నిరుపేదలు ఆగ్రహం...**

**అధికారులు వెంటనే స్పందించి నిరుపేదలైన ఇండ్లు లేని వారికి ఇండ్లు అందించాలి.....**

**లేనిపక్షంలో ఇండ్లు రాని నిరుపేదలతో నిరాహార దీక్ష ఆందోళన చేపడతాం మగ్గిడి ప్రభాకర్ హెచ్చరిక..**



అర్లీ కే లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పురాతన ఇల్లు



ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రాకపోవడంతో తమ గోడు వెళ్ళబోసుకుంటున్న నిరుపేదలు



ఇల్లు లేకపోవడంతో రేకుల షెడ్డులో ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రాకపోవడంతో అమృత్ తెలంగాణతో తమ గోడు వెళ్ళబోసుకుంటున్న అదృశ్యం

నర్సాపూర్ ఏప్రిల్ 26.అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంతోపాటు అర్లి కె , తురాటి ,గొల్లమాడ కుప్టీ, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తప్పుడు సమాచారం రాయడంతో ఇండ్లు లేని నిరుపేదలైన అర్హత ఉన్న లబ్ధిదారులు ఇందిరమ్మ జాబితాలో పేర్లు లేకపోవడంతో వాపోతున్నారు. .ఈ సందర్భంగా అర్లికే గ్రామానికి చెందినహా మగ్గిడి ప్రభాకర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అర్హుల జాబితాలో పేర్లు, వివరాలు వంటివి రాసేటప్పుడు అర్లి కే గ్రామానికి వచ్చిన సిబ్బంది ముత్యం, సురేష్ తప్పుడు సమాచారం రాయడంతో ఇండ్లు రాలేదని అన్నారు. మగ్గిడి ప్రభాకర్ ,మగ్గిడి భోజవ్వ,మగ్గిడి అశోక్ ,చిన్న భోజన్న,,గజ్జరాం , విజయ్ బలహీన వర్గాలకు ఇండ్లు అందేలా విచారణ చేపట్టి లబ్ధి చేకూర్చాలని ఇండ్లు లేని అర్హత ఉన్న లబ్ధిదారులు వేడుకున్నారు.

# ఉగ్ర దాడిని ముక్తకంఠంతో ఎదిరించాలి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, పిలుపు



నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏప్రిల్ 22 రోజున పహాల్గం జరిగిన దుశ్చర్యను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని వారి కుటుంబ సభ్యులకు ఆదుకోవాలని కోరడం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగ్రతులు తొందరగా కోలుకోవాలని, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ప్రాణాలకు తెగించి టూరిస్టుల ప్రాణాలు కాపాడిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ AMC చైర్మన్ మురళి గౌడ్,ex కౌన్సిలర్ సిరాజోద్దీన్,సంతోష్ కుమార్ అడ్వకేట్ గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ మా శెట్టి వార్, సాయిలు మైశేఖర్, SD ఆలా SD సాబీర్, ఎండి సాబీర్, మాజీ సర్పంచ్ గణేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ గజానన్ పటేల్,బైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీక్షిత్, అవినాష్, అరుణ్ పాల్గొన్నారు,

# గులాబీ జాతరకు కదిలిన దండు

మంచిర్యాల, ఏప్రిల్ 26 అమృత్ తెలంగాణ: : యావత్ తెలంగాణ సమాజం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ.. సమయం రానే వచ్చింది. నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో గులాబీ సైన్యం కదులుతున్నది. ప్రతి నియోజకవర్గం నుంచి మూడు వేల మంది తరలించాలనుకున్నా, అంతకు మించి బయలుదేరుతున్నారు. ఒక్కో నియోజకవ ర్గం నుంచి 60 నుంచి 70 బస్సులు, 30 నుంచి 40 కార్లు ఏర్పాటు చేయగా, నాయకత్వం శ్రేణుల ను క్షేమంగా చేర్చేందుకు శ్రద్ధ చూపుతున్నది.

ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల ప్రత్యేక దృష్టి

రజతోత్సవ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో.. దానిని విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పటికే ఎక్కడికక్కడ సన్నాహక సమావేశాలు నిర్వహించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పలు కార్యక్రమాలు నిర్వహించి.. పార్టీ శ్రేణులను సమీకరించి సభ జయప్రదంపై చర్చించారు. వివిధ వాహనాలను సమకూర్చారు. భోజన వసతితో పాటు తాగు నీటి సౌకర్యం కల్పించారు. శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో వారిని తిగిరి క్షేమంగా ఇళ్లకు చేర్చే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకు ఎక్కడికక్కడ బాధ్యతలు అప్పగించారు.

భారీ బైక్ ర్యాలీలు

రజతోత్సవ సభ నేపథ్యంలో బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శని వారం మందమర్రిలో భారీ బైక్ ర్యాలీ తీశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఈ ర్యాలీకి వేలాదిగా తరలివచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆధ్వర్యంలో



శనివారం సాయంత్రం బైక్ ర్యాలీ తీశారు.

ఆదిలాబాద్ జిల్లా ముక్రా(కే) గ్రామస్తులు శనివారమే బయల్దేరి వెళ్లారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా గులాబీ జెండాలు పట్టుకొని సభకు తరలి వెళ్లడం కనిపించింది. దీంతో ఒక రోజు ముందుగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రజతోత్సవ సభ జోష్ కనిపించింది. గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల్లోని ప్రధాన చౌరస్తాలన్నీ గులాబీమయ మయ్యాయి.

# కుల వృత్తులపై వీడీసీల దౌర్జన్యాలను నిరసిస్తూ.. 29న చలో ఆర్మూర్



శక్కర్ నగర్ :అమృత్ తెలంగాణ: గ్రామాల్లో కులవృత్తులపై వేటు వేసే విధంగా గ్రామ అభివృద్ధి కమిటీలు చేస్తున్న దౌర్జన్యాలకు నిరసనగా ఈనెల 29న చలో ఆర్మూర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు దేగాం యాద గౌడ్ అన్నారు. బోధన్ పట్టణంలోని పీఆర్ టీయూ భవనంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కమిటీల దౌర్జన్యాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గ్రామీణ ప్రాంతంలో కులవృత్తులపై ఆంక్షలు విధిస్తూ వాటిని అమలు చేయకపోవడంతో, సదరు వృత్తులను నిషేధించి, కులస్తులపై బహిష్కరణల పేరుతో, జరిమానాల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు.

## పి పి రహీమ్ సన్మానం చేసిన దుర్గం శేఖర్



రహీం సన్మానిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్, ఏప్రిల్ 26 శనివారం : ఆదిలాబాద్ జిల్లా కోర్ట్ లో ఇటీవల ప్రభుత్వ ప్యాసికూటర్ గా నియమించబడిన ఏ ఏ రహీమ్ ప్రముఖ దుర్గం ట్రస్ట్ నిర్వాహకులు ట్రస్టు చైర్మన్.దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దుర్గం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రహీం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ ఫోటో కానుకగా ఇవ్వడం జరిగింది. పిపి గా రహీం రానున్న రోజుల్లో పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలనిఆకాంక్షించారుకార్యక్రమంలో అడిషనల్ పి పి మేకల మధుకర్, న్యాయవాదులు సంతోష్, దుర్గం ట్రస్ట్ సభ్యులు మాధస్తూ మహేందర్, కావేటి,మోహన్, ఆడే రఘునాథ్. అనుదీప్.దర్శ శ్రీనివాస్.గణేష్ తదితరులు ఉన్నారు.

## సివిల్ సర్వీస్ డే (ఏప్రిల్ 21)సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన మంత్రి మోడీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ సివిల్ సర్వీస్ డే (ఏప్రిల్ 21)సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన మంత్రి మోడీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు సందర్భంగా శనివారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పత్రిక ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడప సంతోష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కి ఈ అవార్డు రావడం దేశం మొత్తం గర్వించ తగ్గ విషయం అని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా దేశవ్యాప్తంగా మారుమోగుతుందని మంచి పేరు రావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుప సంతోష,(అక్షర తెలంగాణ)ప్రధానకార్యదర్శి ఫిరోజ్ ఖాన్(సమయవాణి)రత్నాకర్ (నేటివార్త) తదితరులు పాల్గొన్నారు

## ఐఏఎస్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారున్ని సన్మానించిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు సంబంధించిన హెడ్ కానిస్టేబుల్ జె గోవిందరావు కుమారుడు జె సాయి చైతన్య గారు ఇటీవలే విడుదలైన యూపీఎస్సీ నందు అఖిల భారత స్థాయిలో 68వ ర్యాంకు సాధించి జిల్లా కీర్తిని పోలీసు కీర్తిని శిఖర స్థాయికి చేర్చారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభివర్ణించారు. తదుపరి హెడ్ కానిస్టేబుల్ జె గోవిందరావు మరియు అతని కుమారుడు ఐఏఎస్ సాధించిన జే కృష్ణ చైతన్యను జిల్లా ఎస్పీ కార్యాలయం నందు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు.



జె కృష్ణ చైతన్య సన్మానిస్తున్న జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

## హామీలు మరచి అక్రమ దందాలా..?

మందమర్రి, ఏప్రిల్ 26 :అమృత్ తెలంగాణ: చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఎన్నికల హామీలను మరచి అక్రమ దందాలకే పెద్దపీట వేస్తున్నారని, స్వయంగా ఎమ్మెల్యే పీఏ జోరుగా ఇసుక రవాణా సాగిస్తున్నాడని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను పురస్కరించుకొని శనివారం మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంగల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మందమర్రికి చేరుకున్న మాజీ విప్ బాల్క సుమన్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానం చేశారు. పాతబస్టాండ్ ఏరియాలోని ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన బైక్ ర్యాలీ ప్రారంభించగా, కోల్‌బెల్ట్ రహదారిపై శాంతినగర్, విద్యానగర్, రామన్ కాలనీ, గాంధీనగర్‌ల మీదుగా సింగరేణి పాఠశాల వరకు చేరుకున్నది. అక్కడ పార్టీ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాలచెట్టు ఏరియా మీదుగా మార్కెట్ సెంటర్ వరకు కొనసాగిన బైక్ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా



పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. నియోజక వర్గంలోని చెన్నూర్ ప్రాంతంతో పాటు మంథని నియోజక వర్గ పరిధిలోని గోదావరిలో విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే వివేక్ బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడం తప్ప.. ఈ 16 నెలల్లో ఒక్క పని కూడా చేసింది లేదన్నారు. నియోజక వర్గంలో సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసి 45 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీని మరచి.. మంత్రి పదవి కోసం తహతహలాడుతున్నారని ఆయన విమర్శించారు. రజతోత్సవ సభ అనంతరం జిల్లాలో పార్టీ కమిటీలను వేసి అటు ప్రభుత్వం, ఇటు ఎమ్మెల్యే ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతామన్నారు. చెన్నూర్‌లో తన హయాంలో మంజూరు చేయించిన బస్ డిపో, పామాయిల్ పరిశ్రమలను ఎందుకు రద్దు చేయించారన్నారు. రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాజారమేశ్, నాయకులు మేడిపల్లి సంపత్, రాజశేఖర్, బండారు సూరిబాబు, ఎండీ అబ్బాస్, మద్ది శంకర్, భట్టు రాజ్‌కుమార్, తోట సురేందర్, మేడిపల్లి మల్లేశ్, బెల్లం అశోక్, అఖిలేశ్ పాండే, సీపెల్లి సాగర్, పల్లె నర్సింగ్, కనకం రవీందర్, కళ్లెజు అనిల్ కుమార్, ముస్తఫా, మహిళా నాయకులు అమృత రమాదేవి, చిప్పకుర్తి రేఖ, సుగుణ, లలిత, విజయ, శారద పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ఏర్పాటు.

కేఆర్కే కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం
సరైన ధ్రువపత్రాలు లభించని 107 ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలు,
ఒక మిని ట్రాలీ తాత్కాలికంగా స్వాధీనం.
31 మంది అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు.
మాదకద్రవ్యాల కై 5 గృహాలలో పోలీసు డాగ్ స్క్వాడ్ తనిఖీలు.
4 బెల్టు షాపులలో,146 మద్యం క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం.
ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదు
చట్ట విరుద్ధమైన పనులు నిర్వహించకూడదని హెచ్చరిక.
ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మంది గుర్తింపు.
కార్యక్రమంలో పాల్గొన్న 250 మంది పోలీసు సిబ్బంది అధికారులు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రజల రక్షణ సురక్షిత లో భాగంగా ఈరోజు సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక కేఆర్కే కాలనీ నందు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు ఎలాంటి సందర్భంలోనూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవ్ టీజింగ్ మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బయటి రాష్ట్రాల నుండి బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని, వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన యజమానులపై కూడా కేసులు నమోదు అయితాయని గుర్తుంచుకోవాలని సూచించారు. దాదాపు 250 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు సరైన ధ్రువపత్రాలు లభించని 107 ద్విచక్ర వాహనాలు ఆరు ఆటోలు ఒక మినీ ట్రాలీని తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 31 అనుమానస్పద వ్యక్తులను గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కై డాగ్ స్క్వాడ్ తో ప్రత్యేకంగా ఐదు గృహాలను తనిఖీ చేయడం జరిగింది. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. తనిఖీలలో భాగంగా నాలుగు మద్యం బెల్టు షాపులను గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. వీరి వద్దనుండి దాదాపు 146 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మందిని గుర్తించారు. చట్ట విరుద్ధంగా ఎలాంటి పనులు నిర్వహించకూడదని సూచించారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ మరియు మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 20 పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి అమ్ముతున్నారని అనుమానంతో ఐదు గృహాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగిందని వారికి గంజాయి కిట్ల ద్వారా గంజాయి సేవించారని పరిశీలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిదర్, బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, డి సాయినాథ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎం చంద్రశేఖర్, డి వెంకటి, ఎస్సైలు, ఏఎస్ఐలు, స్పెషల్ పార్టీ, రిజర్వ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో మృతులకు నివాళి

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 26:అమృత్ తెలంగాణ: కాశ్మీర్‌లోని పహల్గామలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీ వాసులు శనివారం కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ తీశారు. 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేస్తూ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టి కరిపించాలని పేర్కొన్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ వాసులు, మహిళలున్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ఉగ్రవాదుల ప్రేరేపిత దేశంగా పాకిస్తాన్ వ్యవహరిస్తుందని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు కొవ్వొతులతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల దాసు, ఖలిందర్ అలీఖాన్, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, లింగం రవి, వనం సత్యనారాయణ, దొడ్డిపట్ల రవీందర్, దుర్గారాజ్, చాడ మహేందర్ రెడ్డి, కుంచాల శంకరయ్య, పూజారి రామన్న, కోడి వెంకటేశ్,



తంగళ్లపల్లె సురేశ్, పద్మ, తిరుమల, అరుణ పాల్గొన్నారు.

ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో..

కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మంచిర్యాల ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ పాఠశాల మైధానంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఫిట్నెస్ సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిఖని గనిపై ర్యాలీ..

జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకులకు టీబీజీకేఎస్ నాయకులు నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం మందమర్రి ఏరియాలోని శాంతిఖని గని ఆవరణలో కొవ్వొత్తులతో ర్యాలీ తీసి, రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఉగ్రవాదుల దాడులను పూర్తిగా అరికట్టేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు రమణ, దాసరి శ్రీనివాస్, బడికల రమేశ్, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కార్యదర్శి రవికిరణ్, పిట్ కార్యదర్శి హన్మంతరావు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## కడుపు మండి.. ధాన్యం తగలబెట్టి



కోనరావుపేట, ఏప్రిల్ 26 :అమృత్ తెలంగాణ: కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యాన్ని కొనకపోవడం.. తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించకుండా జాప్యం చేస్తుండడంతో రైతన్న కడుపు మండింది. చేసేదేమీ లేక రోడ్డెక్కి ధాన్యాన్ని తగులబెట్టి నిరసనకు దిగారు. ఐకేపీ కేంద్రంలో పోసిన ధా న్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించాలని కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండాలో రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నలభై ఐదు రోజుల క్రితం వరి కోతలు కోసి కేంద్రంలో ధాన్యం పోస్తే కొనుగోళ్లు సవ్యంగా జరపడం లేదని మండిపడ్డారు. సెంటర్‌కు మూడు లారీలు వచ్చి లోడ్ చేసుకొని వెళ్తే ఇప్పటివరకు మరొకటి ఇటువైపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు సిరిసిల్ల–మరిమడ్ల రహదారిపై రైతులు, మహిళలు బై ఠాయించి రెండు గంటల పాటు ధర్నా చేశారు.

## దిష్టి తీసి.. గుమ్మడి కాయ కొట్టి



కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 26 :అమృత్ తెలంగాణ: ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు రానున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు దిష్టి తొలగాలని కోరుకుంటూ కరీంనగర్‌లోని కోతిరాంపూర్ చౌరస్తాలో కేసీఆర్ కటౌట్‌కు పార్టీ మహిళా నాయకులు దిష్టి తీసి, గుమ్మడికాయ కొట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి ఇప్పటివరకు కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఆయన ఓడిపోవాలని, అధికారంలోకి రావద్దంటూ ఎందరో దిష్టి పెడుతున్నారని చెప్పారు. ఆయనకు ఎలాంటి దిష్టి తగలకుండా నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలని ఆకాంక్షించారు.

## అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశం

కామారెడ్డి బిబిపేట్ (దోమకొండ )ఏప్రిల్ 26 :అమృత్ తెలంగాణ: అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని షేక్ అల్మా బేగం-సద్దాం పాషా ఇంటిని కలెక్టర్ శనివారం పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లల కుటుంబాలతో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ కవర్స్ లతో కప్పబడి ఉన్న ఇంటిలో గత 20 సంవత్సరాల నుండి



నివసిస్తున్నామని, తనకున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వమిచ్చే రూ. 5 లక్షలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆ దంపతులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# పహల్గామ్‌లో ఉగ్రదాడులు అమానుషం

గుంటూరు : అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 26. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడులకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరు బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపడంతోపాటు మృతులకు నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మందిని అమానుషంగా చంపటం దుర్మార్గమన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించటంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తోందని చెప్పారు. ఇలాంటి సమయంలో ఐక్యంగా ఉగ్రవాద శక్తులు పాల్పడే చర్యలకు వ్యతిరేకంగా అందరూ ఖండించాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు వివికె.సురేష్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు షేక్.అబ్దుల్ సలీం, జెవివి నాయకులు జి.వెంకటరావు, ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి మాట్లాడారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ బాషా, ఖాశిం వలి, బి సత్యనారాయణ, షేక్ ఖాశిం షహీద్ పాల్గొన్నారు.యుటిఎఫ్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని సంఘ కార్యాలయం నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ అన్ని మతాల సారం సాటి మతాలను ప్రేమించటమేనని, ఇటువంటి దాడులు సరికాదని అన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, ఎమ్‌డి.షకీలాబేగం, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. కుంచనపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసనకు ఎన్.కిషోర్‌బాబు అధ్యక్షత వహించగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ భద్రతా వైఫల్యం కారణంగా జరిగిన దాడిని ఏ ఒక్క మతానికో పులమకుండా దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో రాష్ట్రం హక్కును హరించే విధంగా వ్యవహరించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పి.కృష్ణ, ఎ.రంగారావు,



కె.వెంకటేశ్వరరావు, ఎ.సుధాకర్, టి.శ్రీనివాసరావు, కె.పెద్ద వెంకటేశ్వరరావు, ఎస్.రవికిషోర్, సిహెచ్.మస్తాన్, కె.శ్రీనివాసరావు, కె.యశోద, మహేష్, గుణశేఖర్ పాల్గొన్నారు. తాడేపల్లి : బోసుబొమ్మ సెంటర్, సుందరయ్య నగర్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన చేపట్టగా నాయకులు వి.దుర్గారావు, ఎస్.గిరిజ మాటాడుతూ ఉగ్రవాదానికి కులం, మతం అడ్డు రావని, అయితే దీన్నికూడా బిజెపి తన సోషల్ మీడియా ద్వారా మతం రంగు పులుముతోందని విమర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటరెడ్డి, కె.మేరీ, ఎమ్‌డి బాజ్జి, బి.దశరథరామిరెడ్డి, బి.గోపిరెడ్డి, కె.బాబురావు, ఎన్.దుర్గారావు, ఆర్‌వి రాఘవయ్య, ఐ.ఇసాక్, పి.లక్ష్మణరావు బి.రామారావు, కె.ప్రభాకర్‌రావు, కొండబాబు, డాన్స్ మాస్టర్ చందు, ఎస్‌కె బాష, కె.విజయలక్ష్మి, రమ, బుల్లెమ్మాయి, జ్యోతి, భ్రమరాంబ, అంజలి పాల్గొన్నారు. నకరికల్లు : మండలంలోని చేజర్లలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పీర్ల సావిడి నుంచి బొడ్రాయి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, మండల కార్యదర్శి జి.పిచ్చారావు, లక్ష్మారెడ్డి అప్పిరెడ్డి, రామాంజనేయ నాయక్, ఆవుల వెంకటేశ్వర్లు, దుర్గాబాయి, షేక్ దాదాసాహెబ్, నవాబ్ షరీఫ్, బాలమ్మబారు, కొండా నాయక్ పాల్గొన్నారు.సత్తెనపల్లి : స్థానిక సిపిఎం కార్యాలయం నుండి తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు సందర్భంగా ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడానికి జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తున్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, వారిప్పుడు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. సామాన్యులు, పర్యాటకులు లక్ష్యంగా గతంలో దాడులు జరగలేదని అన్నారు. కార్యక్రమంలో కె.శివదుర్గారావు, ఎం.హరిపోతురాజు, జె.రాజ్‌కుమార్, ఎ.వెంకటనారాయణ, పి.రామారావు, ఎస్.వెంకటేశ్వర్లు, జె.స్పందన, షేక్ సైదులు, మస్తాన్‌వలి, పట్టణ పోలీసులు పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ : మండలంలోని ఫణిదంలో సిపిఎం కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేసింది. నాయకులు వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు, రాజు, సాయి పాల్గొన్నారు. ముప్పాళ్ల : మండలంలోని మాదల గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ఈ ఘటనకు మతం రంగు పులిమేందుకు బిజెపి యత్నిస్తోందని, అయితే 26 మంది మృతి చెందగా వారిలో 15 మంది ముస్లిములనే విషయాన్ని విస్మరించరాదని ప్రజలను కోరారు. నాయకులు జి.జాలయ్య, కె.సాంబశివరావు, పి.సైదాఖాన్, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఫిరంగిపురం : మండలంలోని పొనుగుపాడులో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి మాట్లాడారు. కె.శ్రీనివాస్‌రావు, షేక్ హుస్సేన్, కె.కోటేశ్వరరావు, ఇ.నాగేశ్వరరావు, డి.సాయి పాల్గొన్నారు.

# వివేకా కేసులో సాక్షుల మృతిపై విచారణ

పులివెందుల: అమృత్ తెలంగాణ: మాజీ మంత్రి వైఎస్. వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై సిట్ విచారణ చేపట్టింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. కీలక సాక్షి రంగన్న మృతితో ఈ కేసును టిడిపి కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు సాక్షులైన కె.శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ 3న, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ 6న, డాక్టర్ ఇసి.గంగిరెడ్డి 2020 అక్టోబర్ 3న, గంగాధర్‌రెడ్డి 2022 జూన్ నెలలో, డాక్టర్ అభిషేక్‌రెడ్డి 2025 జనవరి 10న



మరణించారు. దీనిపై గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్‌రెడ్డి బామ్మర్ది కసునూరు పరమేశ్వర్‌రెడ్డి ఇంటికి శనివారం సిట్ బందం వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్‌స్టేషన్ తీసుకెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో మరో కీలక సాక్షి, మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనుక మిస్టరీ ఏమిటన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.


# ఉగ్రదాడినీ ఖండిస్తూ చీరాలలో వస్త్ర వ్యాపారుల ర్యాలీ

చీరాల: అమృత్ తెలంగాణ: కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ నిరసనగా చీరాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వస్త్ర దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కాశ్మీర్లో జరిగిన ఘటన యావత్ భారత దేశాన్ని కండతడి పెట్టించిందని ఇలాంటి సమయంలో అందరూ దేశానికి మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని చీరాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు తులబందు సురేష్ అన్నారు. ఈక్రమంలో నిరసన ప్రదర్శన చేవడుతున్న సమయంలో చీరాల వ్యాప్తంగా వున్నా అన్ని వ్యాపార దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేశామన్నారు. ర్యాలీ అనంతరం యధావిధిగా దుకాణాలు తెరవనునట్లు




తెలియజేశారు. ఇక నిరసన ర్యాలీ స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం నుంచి ప్రారంభించి పట్టణంలోని అన్ని ప్రధాన కూడలి ప్రాంతాల మీదగా సాగింది. అనంతరం స్థానిక గడియార స్తంభం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు తులబందు సురేష్,సెక్రెటరీ చిన్ని లీలాధర్ , చీరాల ఎం జిసి మార్కెట్ అధ్యక్షులు చంద్రశేఖర్, పలువురు అసోసియేషన్ ప్రతినిధులు, పలు దుకాణల వస్త్ర వ్యాపారాలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖేల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుందనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# సాయి పల్లవి తర్వాత ధనశ్రీకే ఆ ఛాన్స్


క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ – కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ విడాకుల వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ – కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ విడాకుల వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. ట్రైనింగ్ క్లాస్‌లో ప్రేమలో పడిన ఈ జంట పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కానీ ఏడాదిలోనే పెళ్లి బ్రేకప్ అవ్వడంతో అభిమానులు ఆందోళన చెందారు. అయితే గతం గతః. ప్రస్తుతం విడాకుల తర్వాత ఎవరి దారిలో వారు ఉన్నారు. కెరీర్ పరంగా ఎవరికి వారు బిజీ అయ్యారు. ధనశ్రీవర్మ తమిళ ఇండస్ట్రీలో ట్యాలెంటెడ్ కొరియోగ్రాఫర్‌గా రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేటకు ఈ ప్రతిభావని నటనలో అడుగుపెడుతూ తన తొలి తెలుగు చిత్రానికి సంతకం చేసింది. అది కూడా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్ రాజు నిర్మించే చిత్రంలో క్రేజీగా అవకాశం అందుకుంది. డ్యాన్స్ బేస్డ్ కాన్సెప్ట్ తో రూపొందనున్న ఈ చిత్రానికి ఆకాశం దాటి వస్తావా అనే క్లాసిక్ టైటిల్ ని ఎంపిక చేసుకున్నారు. సాయిపల్లవి లాంటి కొరియోగ్రాఫర్ కి అవకాశాలు కల్పించిన దిల్ రాజు ఆ తర్వాత నటిగాను పలు చిత్రాలతో ఎంకరేజ్ చేసారు. ఇప్పుడు ధనశ్రీకి అలాంటి అవకాశం కల్పిస్తున్నారు. శ్రీ శశి కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.



ఈ నృత్య ప్రధాన చిత్రంలో కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ధనశ్రీ వర్మ వృత్తి రీత్యా డెంటిస్ట్ అయినా కానీ, సినీరంగంలో కొరియోగ్రాఫర్‌గా ఎదిగారు. ఇప్పుడు నటిగా మారుతున్నారు.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి



రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com